నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 07
ఏప్రిల్ 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# ప్రతి ఇంటికి మంచి చేశాను.. నవరత్నాలు పేరుతో
# సంక్షేమ పథకాలు అందించ్చా.



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి.



పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి ని పరిచయం చేస్తున్నా దృశ్యం.



కావలి అసెంబ్లీ అభ్యర్థి ప్రతాప్ రెడ్డి ని పరిచయం చేస్తున్న దృశ్యం



ప్రజలకు ఫ్యాన్ గుర్తు ను చూపిస్తున్న జగన్ మోహన్ రెడ్డి





సిద్ధం సభకు తరలి వచ్చిన ప్రజలు

## ప్రతి ఇంటికి మంచి చేశాను.. నవరత్నాలు పేరుతో సంక్షేమ పథకాలు అందిచ్చా.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక మహేంద్ర లేఅవుట్లలో శనివారం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సిద్ధం సభ లో వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, బాబుకు ఓటు అడిగే హక్కు లేదు ఎన్నికల్లో నవరత్నాలు పేరుతో మీ ముందుకు వచ్చి ఓట్లు అడిగి అధికారం లోకి రాగానే పథకాలను అమలు చేసి ప్రతి ఇంటికి మంచి చేశానని వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం కావలి పట్టణం లో ఏర్పాటు చేసిన సిద్ధం సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సిద్ధం సభ లో లక్షలాది మంది ప్రజల సమక్షంలో అడుగుతున్న తాను నవరత్నాలు పేరుతో సంక్షేమ పథకాలు అందించాను కాబట్టే మళ్ళీ మీ ముందుకు వచ్చి వైస్సార్సీపీ కే ఓటు వేసి అధికారం లోకి తీసుకొనిరావాలని కోరారు. మీ బిడ్డ జగన్ పౌరసేవలు డోర్ డెలివరీ చేసారని గుర్తు చేశారు. వివక్ష, లంచాలు లేని వ్యవస్థ తనదేనన్నారు. మీ బిడ్డ జగన్ మేనిపేస్టో ని ఒక పవిత్ర గంథం, ఖురాన్, బైబిల్ లా భావించి 99% అమలు చేసిన ఘనత వైస్సార్సీపీ ప్రభుత్వం దే అన్నారు. చంద్రబాబు ఒక మంచి పథకం గాని, మంచి పని గాని చేసారా... అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు నాయుడు పబ్లిక్ గా ఇది నా మేనిపేస్టో అని గాని, ఈ పథకాలు అమలు చేశాను అని గాని ఎప్పుడైనా చెప్పారా అన్నారు. ఎన్నికల ముందు చూపించిన మేనిపేస్టో ఎన్నికల తరువాత కనపడదు అని ప్రజలకు తెలియజేసారు. నిజం గా మార్క్ అంటూ అభివృద్ధి లో గాని, పేద ప్రజల్లో గాని చూపించి ఉంటే చంద్రబాబు కి పొత్తు ఎందుకు అన్నారు. గతంలో చంద్రబాబు వెన్నుపోటు, కుట్రలు, కుతంత్రాలు, ఎల్లో మీడియా ప్రచారం తో ముఖ్యమంత్రి అయ్యారని ఏద్దేవా చేశారు. ప్రజలను ఓట్లు అడిగే దమ్ము చంద్రబాబు నాయుడు కి లేదన్నారు. సామాజిక న్యాయం కి అర్థం చెప్పేలా పరిపాలన చేయడం జరిగిందన్నారు. మీ బిడ్డ జగన్ చేసిన పరిపాలన లో 10 శాతం అయినా చేసినట్లు దైర్యం గా ప్రజలకు చెప్పగలవా అని సవాల్ విసిరారు. చంద్రబాబు మాటలు నమ్మితే పులి నోట్లో తల పెట్టినట్లేనని అన్నారు. మరో ఐదు సంవత్సరాలు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మీ ఓటు కీలకం అన్నారు. ఈ ఎన్నికలు మీ తలరాత మార్చే ఎన్నికలు అని గుర్తు చేశారు. చీకటి యుద్ధం, ఎల్లో మీడియా యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధం గా ఉండాలని పిలుపునిచ్చారు. మోసగాళ్లు కూటమి కి వ్యతిరేకం గా పనిచేయాలన్నారు.ఒక ఓటు అసెంబ్లీ అభ్యర్థి కి, ఒక ఓటు పార్లమెంట్ అభ్యర్థి కి వేసి వైస్సార్సీపీ పార్టీ ని అధికారం లోకి తీసుకొనిరావాలన్నారు. ఈ ఎన్నికలు మోసగాళ్లు కు, ప్రజలకు మధ్య జరిగే యుద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఉండే మంత్రులు, ఇన్చార్జులు, ఎమ్మెల్యేలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే...అన్న క్యాంటీన్లు మూసేశారు

- నిరుపేదలకు ఇళ్లు ఇవ్వకుండా మోసం చేశారు
- పెన్షన్ల పంపిణీ విషయంలో టీడీపీపై బురదజల్లడం సరికాదు
- పెన్షన్లు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలి
- వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డ నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**రాజకీయ లబ్ధి కోసమే...వైసీపీ నాయకులు పెన్షన్ల పంపిణీ విషయంలో పెన్షన్‌దారుల్ని తీవ్ర ఇబ్బందులకు

మిగతా 2లో

## అభివృద్దే ప్రధాన అజెండా.



**విడవలూరు మేజర్ న్యూస్.**రానున్న ఎన్నికల్లో విజయం సాధించినట్లయితే నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయటం జరుగుతుందని కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శనివారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ

మిగతా 2లో

## ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం

- పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు బాధ్యతగా పనిచేయాలి
- పోలింగ్ కు ముందు, పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలి



6లో

# రాజకీయ లబ్ధి కోసమే...అన్న క్యాంటీన్లు మూసేశారు

గురి చేస్తున్నారని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన నెల్లూరు నగరం 44వ డివిజన్ అంజునం వీధి, చేపల మార్కెట్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా నారాయణకి స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ఇంటింటికెళ్లి రానున్న ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. నెల్లూరు నగరంలో ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్న ఉద్దేశంతో 2014 నుంచి 2019 వరకు 43వేల ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిని దాదాపు పూర్తి చేశామని, అందరికి ఇల్లు ఇస్తోన్న సమయంలో ఎలక్షన్ కోడ్ రావడంతో నిలిపి వేశామన్నారు. కానీ ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం వాటిని ఇవ్వకపోవడం దారుణమన్నారు. మా మీద కోపం ఉండవచ్చు కానీ, ప్రజల మీద ఉండకూడదన్నారు. వారందరికి ఇళ్లు ఇచ్చి ఉంటే ఈ రోజు వాళ్లంతా ఎంతో సంతోషంగా ఉండేవాళ్లరన్నారు. నిరుపేదలు కడుపునిండా అన్నం తినాలన్న ఉద్దేశంతో అన్న క్యాంటీన్లు పెట్టామని, వాటిని కూడా ఈ ప్రభుత్వం మూసి వేయడం కరెక్ట్ కాదన్నారు. ఇది కేవలం కక్షసాధింపు తప్పితే మరేమి లేదన్నారు.

**పెన్షన్ల పంపిణీపై బురద:**

పెన్షన్ల పంపిణీ విషయంలో టీడీపీ ప్రభుత్వంపైన బురద జల్లేందుకు, పెన్షన్‌దారులందరిని సచివాలయాలకు రావాలని చెప్పడం మంచి పద్ధతి కాదని నారాయణ హితవు పలికారు. ప్రభుత్వం శాఖల్లో ఎంతో మంది ఉద్యోగులు ఉన్నారని, వారందరిని పిలిచి వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని పిలిస్తే వారందరూ ఖచ్చితంగా వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు. కేవలం వైసీపీ నాయకులు రాజకీయ లబ్ధి పొందడం కోసం పెన్షన్ దారుల్ని ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఇంకా ఏమైనా పెన్షన్లు ఇవ్వాల్సి ఉంటే...వారి ఇళ్లకి వెళ్లి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మేము అధికారంలోకి రాగానే, నెల్లూరు నగరంలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పెన్షన్‌దారులందరికి ఇంటి వద్దకే ఫించను పంపిణీ చేస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు,మహిళ శక్తి టీం తదితరులు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేసి వెన్నుపోటు పొడిచినది, సీ.ఎం జగన్ ధ్వజమెత్తిన: మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఆర్డి విల్సన్.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు బిజెపి నాయకులు తో కలిసి స్థానిక జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దళితులకు చెందిన నిధులు మార్చి వేయడం ద్వారా జగన్మోహన్ రెడ్డి దళితులకు వెన్నుపోటు పొడిచారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే ఎన్. ఎస్. ఎఫ్డి.సి ఎన్. కె .ఎఫ్ డి. సి నిధులు ఎస్టీ అదేవిధంగా బీసీలకు మైనార్టీలకు ఇచ్చే కేంద్ర నిధులు దేశంలో తనుకు అనుకూలంగా మార్చుకున్న ఏకైక వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వారు తెలిపారు. దళిత కార్పొరేషన్ లో సుమారు 27 పథకాలు రద్దు చేస్తే వాటిని తిరిగి పునరుద్ధానం చేసే బాధ్యత బిజెపి తీసుకుందని వారు తెలిపారు. దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసింది కూడా జగనే అని తెలిపారు. డాక్టర్ సుధాకర్ ని బట్టలు విప్పి కొట్టి అతడి చావుకు కారణమైన జగన్ ని క్షమించరని తెలిపారు. దళితుడైన సుబ్రహ్మణ్యం ని హత్య చేసిన అనంతబాబుని ప్రక్కన పెట్టుకొని జగన్ ని దళితులు ఎప్పటికీ క్షమించరాని అన్యాయం చేశారని తెలిపారు. దళితులు ఆత్మ గౌరవం కాపాడుకోవాలని తెలిపారు. సొంత బాబాయ్ సొంత బాబాయిని హత్య చేసి ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డి ని పక్కన పెట్టుకోవడం చూస్తే వైసిపి చరిత్ర రక్త చరిత్ర అని అర్థమవుతుందని తెలిపారు. మద్యం ఇసుక మైనింగ్ పేర్లతో రాష్ట్రాన్ని జగన్ లూటీ చేశారని దయ్యం పట్టారు అదే దారిలో కావలిలోని వైసీపీ నేతలు సహజ వనరులను లూటీ చేసి కోట్లకు పడగలెత్తారని అనేక విధ్వంస లు కావలిలో నిర్వహించి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ భూముల కొనుగోలు విషయంలో కలెక్టర్ ని తాము చెప్పిన షరతుకు ఒప్పుకోలేదని ట్రాన్స్ఫర్ చేసేదాకా వారు నిద్ర పోలేదని తెలిపారు. జగన్ పెట్టిన ప్రతి స్కీము ఒక స్కామే అన్నారు. రాష్ట్రం అప్పుడు పాలు కాక జగన్ మాత్రం సంబంధాన్ని విల్సన్ దుయ్యం పట్టారు. 10 లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ఇప్పుడు ప్రతి కుటుంబం పైన పది లక్షల వరకు అప్పులు పడేలా చేశారని వారు తెలిపారు. ఉపాధి కల్పించే దిశలో బిజెపి మేనిఫెస్టో ఉందని బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం 11 విద్యాసంస్థల కోట్లాది నిధులు ఇచ్చి అభివృద్ధి కి బాట వేసిందని తెలిపారు. పోలవరం 72% పూర్తయిందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 45 సంస్థల్ని జగన్ మోహన్ రెడ్డి పూర్తి చేసి ఉంటే లక్షలాదిమందికి ఉద్యోగాలు వచ్చేదని తెలిపారు. వాలంటరీ వాలంటీర్ల జీవితాలతో చలగాటమాడుతూ వారి జీవితంలో విలువైన ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వృధా చేసిందని తెలిపారు. ఆఖరికి పెన్షన్ల పేరుతో వృద్ధులు చనిపోవడానికి కూడా కారణం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. నరేంద్ర మోడీ సభను విచ్ఛిన్నం చేయడానికి కుట్రపడిన డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని ఇంటలిజెన్సీ అధికారి రామంజనేయులు ఉద్యోగ బాధ్యతలు నుండి వెంటనే తొలగించాలని ఇంకా 16 మంది ఎస్పీ సాయి అధికారులు కూడా తప్పించాలని ఈమెరకు బిజెపి డిమాండ్ చేసింది. పార్లమెంటులో బిల్లు బిల్లు ద్వారా ఎస్సీ వర్గీకరణ జరుగుతుందన్నారు, ఎన్నికల్లో నూటికి నూరు శాతం మాదిగలు బిజెపికి ఓటు వేయనున్నారని విల్సన్ తెలిపారు.

# వైసిపి నుండి టిడిపిలోకి చేరిన 100 కుటుంబాల వారిని సాదరంగా ఆహ్వానించిన అభ్యర్థి కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో రోజు,రోజుకు రాజకీయ సమీకరణాలు రాజకీయ పరిస్థితులు మారిపోతుండడం మనం ప్రతిరోజు గమనిస్తున్నాం. కొందరు తెలుగుదేశం పార్టీలో చేరితే మరికొందరు వైసీపీలోకి చేరితే మరికొన్ని కుటుంబాలు స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ సమక్షంలో చేరుతున్నారు.అదే విధముగా కావలి పట్టణంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభ జరుగు రోజున సిద్ధం సభ సాక్షిగా... నూరు కుటుంబాలు బీదా రవిచంద్ర ఆధ్వర్యంలో కావ్య కృష్ణారెడ్డి వారికి కుటుంబాలకి కండువా చేసి పార్టీ కార్యాలయంలో సాదరంగా ఆహ్వానించారు. కావలి తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో వెంకటేశ్వరపురం, లక్ష్మీపురం, ఆదినారాయణ పురం, గ్రామాల నుండి మరియు టిడిపిలో చేరడం జరిగింది. చేరిన కుటుంబాలు మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వ దోపిడీ విధి విధానాలు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేస్తున్న అరాచకాలపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని వారు తెలిపారు. కావలి నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా గెలిచి పది సంవత్సరాలు నియోజకవర్గ అభివృద్ధి లేదని పది సంవత్సరాల్లో విద్వాంసాలు దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరేమీ లేదని ఒక్క కార్యకర్త కూడా న్యాయం చేసినట్లు గాని, అభివృద్ధి పనులు లేవని వారు తెలిపారు. అలాగే కావలి అభివృద్ధి జరగాలంటే కావ్య రావాలి అనే నినాదంతో పార్టీలో చేరినట్లు కావ్య పైన ఉండే నమ్మకం అలాగే జిల్లా నాయకులు అభిమానంతో నమ్మకంతో చేరినట్లు వారు తెలిపారు. అలాగే నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కావాలని నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వారు నినాదాలు చేశారు.

# అభివృద్దే ప్రధాన అజెండా.

సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పు కాలువ ద్వారా సాగునీరందించి దంపూరు గ్రామాన్ని సస్యశ్యామలంగా మారుస్తానని అన్నారు. వావిళ్ళ-దంపూరు గ్రామాల మధ్య గుంతలమయమై వున్న రోడ్డును సిసి రోడ్డుగా మారుస్తానని తెలిపారు.దంపూరు గ్రామంలోని అన్ని వీధులలో సి సి కెమెరాలో ఏర్పాటు చేసి వాటిని సమీప పోలీసు స్టేషన్ తో అనుసంధానం చేసి దొంగల బెడద నుంచి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటానన్నారు. దంపూరు గ్రామంలో గతంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే జరిగిందన్నారు. మీ గ్రామంలోని వాటర్ ట్యాంక్ మాజీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హయాంలో నిర్మిస్తే ప్రస్తుత ఎమ్మెల్యే దానికి రంగులు వేసుకొని ఇది తన ఘనతగా చెప్పుంటున్నారని విమర్శించారు.

ఎల్లాయపాలెం పరిధిలోని రామాపురం గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా అప్ గ్రేడ్ చేసి అభివృద్ధి చేస్తానన్నారు. ఎల్లయపాలెం నుంచి అటు పాటూరు ఇటు కోవూరు గ్రామాల మధ్య అధ్వాన్నంగా వున్న రోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చడంతో పాటు డ్రైనేజ్ సమస్యకు శాస్వత పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనపై

వుందన్నారు. సైకిల్ గుర్తుపై ఓట్లేసి నెల్లూరు లోక్ సభ అభ్యర్థిగా ఎన్డిఏ కూటమి పక్షాన పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డినీ, తనను కోవూరు శాసన సభ్యురాలిగా గెలిపించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు విజయ రాఘవ, రాంప్రసాద్, శ్రీధర్ , బెజవాడ గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి విజయ భాను రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, చైతన్య, ఆవుల వాసు, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 18 మద్యం బాటిల్లు స్వాధీనం కేసు నమోదు

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం శివారు ప్రాంతంలోని బెడుసుపల్లి వద్ద నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 18 మద్యం బాటిల్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన కోసూరు కృష్ణయ్య మద్యం బాటిల్ లను తరలిస్తుండగా అనంతసాగరం ఏ.ఎస్.ఐ మస్తాన్ సిబ్బందితో వ్యక్తిని అదుపులో తీసుకున్నారు.కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## పలువురు తెలుగుదేశం లో చేరిక



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నాయకత్వంలో సీనియర్ నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు చవల రామచంద్ర పోలిశెట్టి వెంకటేశ్వర్లు గాలి మురళి బొరిగొర్ల నారాయణ బండారు నవరత్నం తో పాటుగా సుమారు 20 మంది తెలుగుదేశం కండువాలు కప్పుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించేందుకు శాయా శక్తుల కృషి చేస్తామని తెలిపారు వారు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్టీకి అండగా నిలిచి వారి విజయానికి అండగా నిలుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాకర్ల సునీల్ కాకర్ల వెంకట్ కే ఎస్ నాయుడు చల్లా వెంకటేశ్వర్లు గూడా నర్సారెడ్డి చల్ల శ్రీనివాసులు యాదవ్ కోడూరు నాగిరెడ్డి పెరుమాళ్ళు ఏకశిరి భవాని పేరు మహిళలు తదితరులు ఉన్నారు

సూర్య
ఆదివారం 07 ఏప్రిల్ 2024

## జనసేనలో చేరిన వైసీపీ నేతలు



**జలదంకి, మేజర్ న్యూస్ :-** జలదంకి మండలం అన్నవరం పంచాయతీ దాసర అగ్రహారం గ్రామానికి వైసీపీ నేతలు జనసేన లోకి చేరారు. శనివారం నెల్లూరు లోని జనసేన పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు మణుక్రాంత్ రెడ్డి సమక్షంలో ఉదయగిరి నియోజకవర్గం పాయింట్ అఫ్ కాంటాక్ట్ కొట్టె వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిమ్మలపల్లి రామ చైతన్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు జనసేన పార్టీ లో చేరారు. జిల్లా అధ్యక్షులు మణుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి వైసీపీ ని వీడి జనసేన పార్టీ లో చేరడం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ విజయానికి ఇది సంకేతం అని చెప్పారు. వైసీపీ నుంచి జనసేన లో చేరిన వారిలో కృష్ణ రావు, మాధవ రావు, మాల్యాద్రి తోట, పవన్, సురేష్, రామయ్య,వెంకటేశ్వర్లు, హనుమాంత రావు, ప్రవీణ్,అంజయ్య, మోహన్ రావు, ప్రవీణ్ అతిదరులు చేరారు.ఈ కార్యక్రమంలోకొండాపురం మండలం అధ్యక్షులు ఆకుల వెంకట్, జలదంకి మండలం ప్రధాన కార్యదర్శి చక్రాల సురేష్ మరియు యువ నాయకులు కొల్లు అన్వేష్ పాల్గొన్నారు

## కావలి లో సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభను జయప్రదం చేసిన వైసిపి పార్టీ నాయకుల ధన్యవాదాలు: జెనిగర్ల మహేంద్ర.



**కావలి మేజర్ న్యూస్:-**కావలి పట్టణంలో మహేంద్ర లేఔట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధం సభను నెల్లూరు జిల్లా వైసీపీ నాయకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలని జనిగర్ల మహేంద్ర యాదవ్ పర్యవేక్షించారు. సభా ప్రాంగణంలో ఎక్కడ కూడా ఏ చిన్న పొరపాట్లు తప్పిదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మరల అందాలి అంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమం పేద ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వమని వారు తెలిపారు. సంక్షేమ పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలుపుతూ, శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అలాగే నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయ సాయి రెడ్డిని కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించి మరల జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు.

## బాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రచారం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు టౌన్ కొత్తూరు లో బూత్ 156 లో బాత్ కన్వినర్ యల్లాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాబు సూపర్‌లిసిక్స్‌లి పథకాలు వివరిస్తూ పత్రాలు ఇచ్చి సైకిల్ గుర్తు కి ఓటు వేసి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ని గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమం లో యల్లాల బాలాజీ గున్నం శ్రీనివాసురెడ్డి యల్లాల మాలకొండారెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# నేలటూరు గ్రామపంచాయతీలో..... ఊహించని అభివృద్ధి చేశాం.

### స్థానిక సర్పంచ్ భక్తాని కనకయ్య.



**ముత్తుకూరు, ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్)** నేలటూరు గ్రామపంచాయతీలో ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేశామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో స్థానిక పంచాయతీ పాలకవర్గం సాధించిన ప్రగతి అంతా ఇంతా కాదని స్థానిక సర్పంచ్ భక్తాని కనకయ్య అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మేజర్ న్యూస్ తో మాట్లాడారు. గ్రామపంచాయతీ పాలకవర్గం మూడు సంవత్సరాలు పదవీ కాలాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తుందని సర్పంచ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్రామ దేవత కనకదుర్గమ్మ ఆలయం వద్ద విజయోత్సవ సంబరాలు నిర్వహించగా పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. త్రాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాలు కల్పించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసిన విషయాన్ని ఆయన తెలియజేశారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో కూడా సర్వేపల్లి నియోజకవర్గంలో మూడోసారి ముచ్చటగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఉగాది పర్వదినాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నా.

### కృష్ణపట్నం సొసైటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కే నాగభూషణం.



**ముత్తుకూరు ఏప్రిల్ 6( మేజర్ న్యూస్)** ఉగాది పర్వదినాన ప్రత్యక్ష రాజకీయాల్లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నామని కృష్ణపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్, పంచాయతీ మాజీ వార్డు సభ్యులు డాక్టర్ కె నాగభూషణం తెలిపారు. శనివారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళతో చూస్తూ ప్రజాపాలన అందిస్తున్నారని ఈ నేపథ్యంలో మరోసారి ఆయన విజయం సాధించి రెండోసారి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావాలన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి తాను కృషి చేస్తానన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి విజయానికి ప్రత్యేకమైన ప్రచారం చేస్తూ తన వంతు పాత్ర పోషిస్తామన్నారు. కచ్చితంగా నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హ్యాట్రిక్ సాధిస్తుందని కృష్ణపట్నం సొసైటీ మాజీ డైరెక్టర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి కాకాణిసమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని సొసైటీ మాజీ డైరెక్టర్ పేర్కొన్నారు. ఇదివరకు సర్వేపల్లి నియోజకవర్గంలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేసిన విషయాన్ని స్పష్టంగా తెలియజేశారు.

# బోగోలు లో టిడిపి పార్టీలోకి భారీ చేరికలు.



**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం లో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీగెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషిచేసి కావలి శాసన సభ్యులుగా కావ్య కృష్ణారెడ్డిని పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉన్నదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. శుక్రవారం భోగోలు మండలం విశ్వనాధరపేట లోని కళ్యాణ మండపంలో బోగోలు మండల తెదేపా నాయకులు కార్యకర్తలతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గం లో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోగా దోచుకోవడమే లక్ష్యంగా చేసుకుని నియోజకవర్గం లోని ఆర్థిక వనం వనరులను హరించి వేశారని దీనిని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్య పరచాలని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి రోజు ప్రతి గడపకు వెళ్లి వివరించవలసిన బాధ్యత కార్యకర్త దేనిని అన్నారు. . ఈ కార్యక్రమం లో ముందుగా పార్టీ లోకి భారీగా చేరికలు జరిగాయి అందులో ప్రధానంగా నాగులవరం పంచాయతీ నుండి పిన్నిబోయిన సుధాకర్ ఆధ్వరయంలో అధిక సంఖ్యలో పార్టీ లో చేరగా వీరికి రవిచంద్ర కావ్య కృష్ణారెడ్డిలు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. బోగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలే పాటి నాగేశ్వరరావు అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో పమిడి రవికుమార్ వేణుగోపాల్ రెడ్డి సిద్దు స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పాలన... ప్రాథమిక సిద్దాంతాలును గురించి ఇంటింటి ప్రచారం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలోని జైభీమ్ నగర్ కాలనీ నందు వైయస్సార్సీపి నాయుకులు ఇంటింటా ప్రచారం చేపట్టేరు, ప్రతి గడపకి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన ప్రతి పధకాలను వివరిస్తూ, సంక్షేమ పథకాలు మళ్ళీ ప్రతి గడపకి చేరాలంటే వైస్సార్సీపీ ప్రభుత్వన్ని గెలుపుంచుకోవాలని అయన కొనియాడేరు. ఈ సందర్బంగా ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు నవరత్నాల హామీ పధకాలతో ముందుకు సాగుతుందని, ఈ నాలుగేళల్లో ఒక పక్క సంక్షేమం, మరో పక్క అభివృద్ధి అనేది నిస్పక్షపాతంగా అందరకి అందుతున్నాయని ఆయన వివరించారు,మరల మన ఉదయగిరి ఎమ్మెల్యే గా రాజగోపాల్ రెడ్డి నీ, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్దిగా విజయ్ సాయి రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన కోరేరు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయుకులు కాలేషా, మండల మహిళా ఎస్సి సెల్ అధ్యక్షురాలు నాగమణి,జేసీఎస్ కన్వీనర్ ప్రసాద్, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, నాయుకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ అవ్వ కళ్ళల్లో మనవరాలిని చూసినంత సంబరం.



**పొదలకూరు (మేజర్ న్యూస్ )** ఆ.. అవ్వ కళ్ళల్లో ఎంత ఆనందమో..రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత ను పట్టుకుని మనవరాలిని చూసినంతగా సంబరపడిపోయింది. ఈ సంఘటన పొదలకూరు పంచాయతీ పరిధిలోని తోకంచి (వెంకటేశ్వర నగర్) లో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. తన తండ్రికి మద్దతుగా ఆమె గత పది రోజులుగా పొదలకూరు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది. ప్రచారంలో భాగంగా తోకంచిలో ఇంటింటికీ వెళుతున్న సమయంలో ఓ అవ్వ పూజిత ను పట్టుకుని తన సొంత మనవరాలిని చూసినట్టుగా మురిసిపోయింది. ఆమె యోగక్షేమాలను పూజిత అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడేం అవసరం వచ్చినా.. సొంత మనవరాలిలా ఆదుకుంటానని హామీనిచ్చారు. ఆమె ఓపిక.. సహనం.. కలుపుగోలుతనం.. ఆప్యాయత.. అనురాగాలను గమనించిన పలువురు తాతకు తగ్గ మనవరాలు.. తండ్రికి తగ్గ తనయురాలని కొనియాడుతున్నారు.

# రెండు నెలలు ఆగండి...దోమలు లేకుండా చేస్తాం



- దోమల నిర్మూలనకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక్కటే మార్గం
- నక్కలోళ్ల జీవన శైలి మార్చేందుకు కృషి చేస్తా
- ఇల్లు లేని నిరుపేదకి నేనే పిలిచి ఇల్లు ఇస్తా
- మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ
- 46 డివిజన్‌లో ఎన్నికల ప్రచారం
- నక్కలోళ్లతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న నారాయణ

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** మరో నెలలు మాత్రమే ఓపిక పట్టాలని...మన ప్రభుత్వం వస్తుందని...రాగానే ఫస్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసి...దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దుతానని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయన నెల్లూరు నగరం 46వ డివిజన్ బృందావనం, నక్కలోళ్ల సెంటర్ తదితర పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా నారాయణకి డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని ప్రతీ కుటుంబాన్ని పలకరించి...వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సమస్యలను నారాయణ దృష్టికి తీసుకువచ్చారు. 2024లో మన తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని...మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ డివిజన్ లో జీవించే వాళ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి జీవన శైలి మారాలంటే ఖచ్చితంగా వారి పిల్లలు బాగా చదువుకోవాలన్నారు. అయితే వారిలో మారాలన్న ఉద్దేశం లేదన్నారు. అదే విధంగా ఈ డివిజన్‌లో టాయిలెట్స్ కూడా లేవన్నారు. దాదాపు 30, 40 ఏళ్ల నుంచి వీరు ఇక్కడే జీవనం సాగిస్తున్నారని తెలిపారు. క్లీనింగ్ అనేది శాశ్వత పరిష్కారం కాదని, దోమల నిర్మూలనకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక్కటే మార్గమన్నారు.

**మరో రెండు నెలల్లో మన ప్రభుత్వమే అధికారంలోకి....**

మరో రెండు నెలల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తోందని,రాగానే ఫస్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసి దోమలు లేని నెల్లూరు నగరంగా మారుస్తానని ప్రజలకి మాజీ మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, వాటిలో కొన్ని పూర్తయ్యాయని, మరి కొన్ని పెండింగ్‌లో ఉండిపోయాన్నారు. వాటిని ఈ ప్రభుత్వం పక్కన పెట్టేసిందని ఆరోపించారు. మన ప్రభుత్వం రాగానే నెల్లూరులో ఒక్క వర్క్ కూడా పెండింగ్ లేకుండా పూర్తి చేసే బాధ్యతను నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇల్లు లేని ప్రతీ పేదవాడికి నేనే పిలిచి మరీ ఇల్లు ఇస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక టిడిపి నాయకులు ,కార్యకర్తలు మహిళా నేతలు పాల్గొన్నారు.

## దేశంలో దినదినప్రవర్ధమానమైన దిగ్విజయంగా బిజెపి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** భారతదేశంలో జనతాపార్టీనుండి విడివడి జనసంఘీయులతో కలిసి ఆవిర్భవించిన భారతీయజనతా పార్టీ అంచెలంచెలుగా దినదినప్రవర్ధమానమై అనూహ్యంగా బలోపేతమై దిగ్విజయంగా కొనసాగుతుందని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. పార్టీ 44వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా శనివారం ఆత్మకూరులోని పార్టీ కార్యాలయంలో మల్లికార్జునరెడ్డి బిజెపి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొద్దిమంది నాయకులు, కార్యకర్తలు, ఇద్దరు ఎంపిలతో బిజెపి ఆవిర్భవించిందన్నారు. ఇందుకోసం శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ మొదలుకొని దేశంలో ప్రతిప్రాంతాన్ని దేశవిభజన శక్తులను ఎదురొడ్డి తమ ప్రాణాలనుసైతం తృణప్రాయంగా త్యజించారని, వారి త్యాగాల ఫలితంగా పార్టీ విస్తరణ జరిగిందన్నారు. ప్రపంచంలోనే అత్యధికసభ్యులున్న, జాతీయభావాలు, సిద్ధాంతాలు, క్రమశిక్షణ కలిగిన పార్టీగా బిజెపి నిలిచిందని వారు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో 400సీట్లతో కేంద్రంలో బిజెపి విజయం సాధించి అధికారంలోకి వస్తుందని మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి,జనసేన,తెలుగుదేశం కూటమి విజయం సాధిస్తుందని, డబుల్‌ఇంజన్‌సర్కారు ఏర్పడనుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, నలిశెట్టి జగదీశ్వరరావు,కొల్లి రాజ్యలక్ష్మి, కొల్లి శ్రీనివాసులు, సుమంత్‌రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాలెంటీర్‌గా రాజీనామా తెలుగుదేశంలో చేరిక



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ఓ యువకుడు తాను పనిచేస్తున్న వాలెంటీర్ ఉద్యోగానికి రాజీనామా చేసి శనివారం మాజీమంత్రి, ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పార్టీకార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వాలెంటీర్‌గా రాజీనామా చేసిన షమీమ్ టిడిపిలో చేరారు. 17వవార్డుకు చెందిన పలువురు ముస్లింయువత, మండలంలోని వివిధ గ్రామాల వారు కొందరు తెలుగుదేశంలో చేరారు. వారందరికీ పార్టీకండువాలు వేసిన రామనారాయణరెడ్డి అందరినీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డికి బ్రహ్మరథం పట్టిన కాకుటూరు ప్రజలు.

## సోమిరెడ్డిదే గెలుపంటూ జేజేలు కొడుతున్న సర్వేపల్లి ప్రజలు.



**వెంకటాచలం, (మేజర్ న్యూస్ ) :** వెంకటాచలం మండలంలోని కాకుటూరు గ్రామంలో శనివారం ఉదయం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. అనంతరం సోమిరెడ్డి సమక్షంలో వైసిపి నాయకులు దొడ్డాక వెంకట రమణయ్య, శ్రీనివాసులు, ఉమా, వెంకటేశ్వర్లు, వెంకట రమణమ్మ, వెంకట కృష్ణ య్య, వేణు ,చెన్నూరి శివప్రసాద్ రెడ్డి, దబ్బుగుంట వెంక టరమణమ్మ, పచ్చబట్ల క్రిష్టయ్య, మస్తానయ్య, రమణయ్య, పద్మమ్మ, నిర్మల ,విజయమ్మ, రమ్యమ్మ లతో సహా 30 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండవాలు కప్పి సాధారంగా టిడిపిలోకి ఆహ్వానించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్కు తాను ఫిర్యాదు చేసిన తర్వాత పొదలకూరు మండలం మొగల్లూరు, వరదాపురం, మరుపూరు లో ఇప్పుడు క్వాజ్ తవ్వకాలను ఆపారు అన్నారు. అక్రమాలకు, భూ కుంభకోణాలకు పాల్పడలేదన్నారు. నిజాయితీగానే బ్రతికే తన ఆస్తులను అమ్ముకొని రాజకీయాలు చేశాను అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని, పార్టీని నమ్ముకునే ఉన్నాను అన్నారు.

# రెండు సీట్లతో ప్రారంభం..... భారతదేశంలో బలమైన శక్తిగా భాజపా.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాజపా నాయకులు.

ముత్తుకూరు ఏప్రిల్ 6( మేజర్ న్యూస్) రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా పరిపాలన చేస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు . శనివారం ముత్తుకూరు మండల కేంద్రంలో ఆ పార్టీ అధ్యక్షులు వేళ్ళపాలెం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి వేళ్ళపాలెం సుబ్రహ్మణ్యం రెడ్డి కేంద్ర ప్రభుత్వ పరిపాలనపై మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందన్నారు.



సమర్థవంతమైన పరిపాలన నీతి నిజాయితీ ఉన్నటువంటి ప్రభుత్వం భాజపా ప్రభుత్వం అని పార్టీ అధ్యక్షులు తెలిపారు. అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఘనత పార్టీకి చెందిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఈపూరు శివ, బీజేపీ నాయకులు పవన్,. ప్రసాద్ ,శీను, భార్గవ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# సంఘాల్లో ఆన్లైన్ సేవలు

**ఉదయగిరి మేజర్ న్యూస్.**జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాల్లో ఇక నుంచి ఆన్లైన్ సేవలు అందుబాటులోకి వస్తాయని జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి కె. తిరుపతయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక కొట్టాలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాన్ని సందర్శించి కంప్యూటరీకరణ పనులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 78 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కంప్యూటరీకరణ చేయడం జరుగుతుందన్నారు. త్వరలో సొసైటీలకు కంప్యూటర్ అందజేయడంతో పాటు నెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఇక నుంచి సంఘానికి సంబంధించిన లావాదేవీలు మొత్తం ఆన్లైన్ ద్వారా జరుగుతాయన్నారు.



సహకార సంఘాల రిజిస్ట్రర్ ఆదేశాల మేరకు ర్యాండమ్ తనిఖీలో భాగంగా రికార్డుల కంప్యూటరీకరణను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ పీ.శ్రీనివాసరెడ్డి, ఆడిటర్ కె.సుబ్రహ్మణ్యం, సీఈవోలు పోలయ్య, రత్తయ్య, శ్రీను, సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



వెంకటాచలం, (మేజర్ న్యూస్ ) భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ జేపీ నడ్డా ఆదేశాలతో 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా... బిజెపి మండల అధ్యక్షులు కుంచి శ్రీనివాసులు యాదవ్, జిల్లా కార్యదర్శి అల్లూరు ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మరియు కందలపాడు గ్రామపంచాయతీ నెంబర్: 199లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. "భారత్ మాతాకీ జై"జై బిజెపి-జై జై బిజెపి, వర్ధిల్లాలి భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు, నాయకులు మరియు బిజెపి అభిమానులు భారీ నినాదాలతో వెంకటాచలం మండల పార్టీ ఆఫీసులో హోరెత్తించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేయడంతో కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆనందోత్సవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కుంచి శ్రీనివాసులు యాదవ్ మీడియాతో మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ అంచలంచలుగా ఎదిగి ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీగా అవతరించింది అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కే రవీంద్ర రెడ్డి, బిజెపి ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు హసనాపురం శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి పిల్లి పాకుల పెంచలయ్య, యువ మోర్చా మండల అధ్యక్షుడు గోత్తల నరేష్, మండలం కార్యదర్శి పిల్లిపాకుల పెంచల ప్రసాద్, గిరి మహేష్, వెంకట కృష్ణ ప్రసాద్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు అనర్థదాయకం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు అత్యంత అనర్ధదాయకమని, చట్ట రీత్యా నేరమని ఆత్మకూరు ఐసీడీస్ సూపరవైజర్ ఎన్. కేశవనారాయణమ్మ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కారటంపాడు ఎస్టీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహల అవగాహనా సదస్సు నిర్వహించారు. 18సంవత్సరాలు నిండిన వాలికలు, 21సంవత్సరాలు నిండిన బాలూరు వివాహాలు చేసుకోవాలని, అంతకన్నా తక్కువ వయసు వారు వివాహాలు చేసుకోరాడని ఆమె తెలిరు. బాల్య వివాహలతో ఆరోగ్య సమస్యలు తలెత్తగలవని ఆమె తెలిపారు. బాల్య వివాహాలు చేసుకుంటే చట్ట ప్రకారం చర్యలుంటాయని నారాయణమ్మ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు, కిశోరా బాలికలు పాల్గొన్నారు.

## మృతులకుటుంబాలకు "కంచి" ఆర్థికసాయం

### -మూడుకుటుంబాలకు 30వేలు పంపిణీ



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదాన పథకాన్ని నిరంతరాయంగా జీవితకాలం కొనసాగిస్తామని ప్రకటించి ఏడాదికాలంగా సాగిస్తున్న ట్రస్ట్ చైర్మెన్, బృహత్తర నిత్యఅన్నదానప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి మరో వినూత్న ఆర్థికచేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి 6నెలలుగా కొనసాగిస్తుండగా శనివారం ఇటీవల మృతిచెందిన మూడు కుటుంబాలకు,10వేల రూపాయల వంతున 30వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందించేలా నిర్ణయించానని ప్రకటించిన కంచి అక్టోబర్21వతేదీ నుండే ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. ఈమేరకుట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, సభ్యులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్రెడ్డి తదితరులు శనివారం ఆత్మకూరులోని 11వవార్డు ప్రాంతంలో ఇటీవల మృతిచెందిన పులిమి నారాయణరెడ్డి కుటుంబాన్ని, 22వవార్డులో ఇటీవల మృతిచెందిన పొంగూరు రమణమ్మ కుటుంబాన్ని ,23వవార్డుపరిధిలో మృతిచెందిన తాళ్ళ వెంగయ్యకుటుంబాన్ని, ట్రస్ట్ చైర్మెన్ పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 30వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతుల కుటుంబాల వారు దాతకు ధన్యవాదాలు తెలుపగా ఆయా ప్రాంత ప్రజాప్రతినిధులు, టైలర్స్అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొని మృతులకుటుంబాలకు ఆర్థికంగా చేయూత ఇచ్చిన దాత కంచి సేవానిరతిని కొనియాడి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. సామాజికసేవ లక్ష్యంగా, మానవసేవయే మాధవసేవగా భావిస్తూ, సేవలోనే అత్యంత సంతృప్తి లబిస్తుందని, అందుకే తనవంతుగా తమ ట్రస్ట్ ద్వారా తన జన్మభూమి ఆత్మకూరులో సేవలందించాలని సంకల్పించానని, స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించి కొనసాగిస్తున్నానని, దాంతో పాటు మున్సిపల్ పరిధిలో మృతిచెందిన వారి కుటుంబాలకు తమవంతుగా 10వేల రూపాయల ఆర్థికసాయమందించే కార్యక్రమాన్ని ప్రారంభించి అందరి సహకారంతో కొనసాగిస్తున్నానని పేర్కొంటున్న పరమేశ్వరరెడ్డి సేవలను వారు కొనియాడి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమ పర్యవేక్షకులు, కంచి సన్నిహితులు మల్లవరపు జయేంద్రప్రసాద్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీల, దుష్టపాలనకు చరమగీతం పాడాలి





### -నిష్కళంకనేతలు కావాలా ...నిందితులు కావాలా....

### -అభివృద్ధి, అవినీతి అస్త్రాలు

### -మాజీ మంత్రి "ఆనం"



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** రాష్ట్రంలో దోపిడీల, మాఫియాల, వైసిపి దుష్టపాలనకు చరమగీతం పాడాలని, నిష్కళంకులు ప్రజాప్రతినిధులుగా కావాలా, నిందితులు కావాలా యోచించాలని మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ప్రజలను కోరారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఆత్మకూరు రూరల్ మండల టిడిపి నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానుల సమావేశంలో రామనారాయణరెడ్డి ప్రసంగించారు. మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రామనారాయణరెడ్డి ప్రసంగించారు. సింహం సింగిల్ అంటుందని, సింహం రక్తపీలుస్తూ అనేకమందిని దుర్మార్గంగా దాడులకు గురిచేసి ప్రాణాలు హరిస్తున్నందున దుష్టపాలకులను సాగనంపేందుకు, ప్రజాస్వామ్యపరిరక్షణకు తెలుగుదేశం, బిజెపి, జనసేన ఐక్యకూటమిగా ఏర్పాడాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈపాలనలో తీవ్రంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, ప్రజాస్వామ్యపరిరక్షణ జరగాలంటే అందరూ యోచించిన కూటమి అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించి విజయం చేకూర్చాలని ఆనం కోరారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గంలో తాను ప్రజల అవసరాలను బట్టి విద్య,వైద్యం, పాలన, సాగు,తాగునీరు, రవాణా తదితరాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధిని పరుగులు తీయించానని, అతిపెద్ద హాస్పిటల్, అనేక విద్యా, సాంకేతిక, గురుకుల విద్యాసంస్థలు, రెవిన్యూడివిజన్, మున్సిపాలిటీ, భారీ వంతెనలు, భవనాలు, తాగు,సాగునీటి ప్రాజెక్టులు,పథకాలు, పంపింగ్స్కీమ్లుతదితరాలన్నీ సాధించానని, ఇంకా ఉన్న అవసరాలను గుర్తించానని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నింటిని సాధిస్తానని, పెండింగ్లో ఉన్న నడికుడిరైలుమార్గం, సోమశిల జలాశయమరమ్మత్తులు, సోమశిల హైలెవల్కెనాల్ పూర్తిచేయడం తదితరాలను తప్పక సాధిస్తానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రస్థుతం తెలుగుదేశం తరపున పోటీచేస్తున్న ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తాను ఏనాడూ ప్రజాసేవలను విస్మరించలేదని, అభివృద్ధిని నిర్లక్ష్యం చేయలేదని, జైళ్ళకెళ్ళలేదని, క్రిమినల్కేసులు పెట్టించుకోలేదని, నిష్కళంకులుగానే ఉన్నామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. వైసిపి తరపున పోటీచేసే ఎంపి అభ్యర్థి ముఖ్యమంత్రి అవినీతిదోపిడీ కేసుల్లో 1వ నిందితుడుకాగా 2వ నిందితుడుగా విజయసాయిరెడ్డి ఉన్నారని, 16నెలలు జైల్లో ఉన్నారని, విశాఖ తదితర ప్రాంతాల్లో అనేక విదాలా దోపిడీలకు పాల్పడ్డారని, ఎమ్మెల్యే అభ్యర్థి విక్రమ్రెడ్డి తమకంపెనీ ద్వారా పనులు చేయకుండా టోల్గేట్పేరుతో 150కోట్లు దోచుకొని క్రిమినల్కేసు నమోదు చేయించుకున్నారని, ఇలాంటి నిందితులు ప్రజాప్రతినిధులుగా కావాలా, నిష్కళంకులు కావాలా ప్రజలు ఆలోచించుకోవాలని, ఈ అస్త్రాలను టిడిపి మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించాలని, అభివృద్ధి కావాలా, విధ్వంసం, మాఫీయాలు దోపిడీలు కావాలా అని కూడా ప్రజలు ఆలోచించాలని ఆయన పేర్కొన్నారు. తండ్రి మరణాన్ని చెప్పి ఒక ఎన్నికల్లో పబ్బంగడుపుకున్న జగన్మోహన్రెడ్డి రెండవ దపా తండ్రిమృతిసానుభూతి లాభంలేదని స్వయానా చిన్నాన్నను హత్యచేయించి హత్యారాజకీయాలు నడిపి ఆసానుభూతితోపాటు ఒక్కఛాన్స్ అంటూ అధికారం పొందారని, తాను కూడా కొంతకాలం కలిసి నడిచానని, ఏడాదిలోపే ఎక్కబట్టినా ఇసుక,మట్టి,దోపిడీలు, భూదందాలు, అప్పులకుప్పలు, అభివృద్ధి గాలికొదిలేయడం తదితరాలను భరించలేక ఎదురుతిరిగి ప్రశ్నించానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈరాష్ట్రంలో మళ్ళీ రాజ్యాంగం అమలుజరగాలన్నా, మాఫియాలు,దోపిడీలను నిరోధించాలన్నా, ప్రజాస్వామ్యం పరిరక్షించాలన్నా, దుర్మార్గపు పాలనను అంతమొందించి కూటమి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం అభ్యర్థులుగా పోటీచేయనున్న ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించేందుకు టిడిపి, బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండాలని, ఈ అస్త్రాలను ప్రతిపక్షనేతలపై సంధించాలని, ఈ ప్రభుత్వ దుర్మార్గాలను ప్రజలకు వివరించాలని రామనారాయణరెడ్డి కోరారు. తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు మాట్లాడుతూ టిడిపి మండల,గ్రామస్థాయి నాయకులంతా పట్టుదలగా ఎన్నికలవరకు నిరంతరం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాలని, అందరం సమైక్యతతో టిడిపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేద్దామన్నారు. టిడిపి జిల్లా అధికారప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడు, తెలుగుదేశం నాయకుడు, నెల్లూరు కిమ్స్హాస్పిటల్ డైరెక్టర్ తాళ్ళూరు గిరినాయుడు తదితరులు ప్రసంగించారు. ఆన& రామనారాయణరెడ్డిని అనేకమంది నాయకులు,కార్యకర్తలు శాలువాలు,పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో మండల ,పట్టణ టిడిపి అధ్యక్షులు సుంకరపెంచలచౌదరి, తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, తెలుగుదేశం నాయకులు చీర్లచిన్నారెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, జిల్లా తెలుగుమహిళ అధికారప్రతినిధి కె.రమణమ్మ, జిల్లా తెలుగుయువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తెలుగుదేశం నాయకులు , వివిధ గ్రామాల నాయకులు రామిరెడ్డి మోహన్రెడ్డి, సోమవరపు సురేంద్రరెడ్డి, గార్లపాటి వేణుగోపాల్నాయుడు, మంతు యానాదిరెడ్డి,వల్లూరు వెంకటరమణారెడ్డి, పచ్చాపిచ్చయ్యనాయుడు, పచ్చా శేషయ్యనాయుడు, కొల్లా కృష్ణయ్యనాయుడు, తలచీరు బాబునాయుడు, ఆదిశేషయ్య,కొర్రపాటి జనార్ధన్నాయుడు, చంద్రా సుబ్రహ్మణ్యంనాయుడు, కొండ్రెడ్డి రమణారెడ్డి, మెంతెం వేణుగోపాల్రెడ్డి, వెల్తుర్ల సుందరరామిరెడ్డి, పుల్లారెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి, ఓబుల్రెడ్డి, వెంకటేశ్వర్లునాయుడు, తోటసుబ్బారావు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, నాగభూషణమ్మ, మంగమ్మ, గోరీషబ్బీర్, మల్లికార్జునరెడ్డి, అన్ని గ్రామాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో దినదినప్రవర్ధమానమైన దిగ్విజయంగా బిజెపి



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** భారతదేశంలో జనతాపార్టీనుండి విడివడి జనసంఘీయులతో కలిసి ఆవిర్భవించిన భారతీయజనతా పార్టీ అంచెలంచెలుగా దినదినప్రవర్ధమానమై అనూహ్యంగా బలోపేతమై దిగ్విజయంగా కొనసాగుతుందని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డిపేర్కొన్నారు. పార్టీ 44వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా శనివారం ఆత్మకూరులోని పార్టీ కార్యాలయంలో మల్లికార్జునరెడ్డి బిజెపి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొద్దిమంది నాయకులు, కార్యకర్తలు, ఇద్దరు ఎంపిలతో బిజెపి ఆవిర్భవించిందన్నారు. దినదినప్రవర్ధమానమై నేడు 303మంది ఎంపిలతో 100మంది రాజ్యసభసభ్యులతో, మిత్రపక్షాలతో కలిసి 18రాష్ట్రాల్లో అధికారంలో బిజెపి ఉందన్నారు. ఇందుకోసం శ్యామ్ప్రసాద్ముఖర్జీ మొదలుకొని దేశంలో ప్రతిప్రాంతాన్ని దేశవిభజన శక్తులను ఎదురొడ్డి తమ ప్రాణాలనుసైతం తృణప్రాయంగా త్యజించారని, వారి త్యాగాల ఫలితంగా పార్టీ విస్తరణ జరిగిందన్నారు. ప్రపంచంలోనే అత్యధికసభ్యులున్న, జాతీయభావాలు, సిద్ధాంతాలు, క్రమశిక్షణ కలిగిన పార్టీగా బిజెపి నిలిచిందని వారు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో 400సీట్లతో కేంద్రంలో బిజెపి విజయం సాధించి అధికారంలోకి వస్తుందని మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో బిజెపి,జనసేన,తెలుగుదేశం కూటమి విజయం సాధిస్తుందని, డబుల్ఇంజన్ సర్కారు ఏర్పడనుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు వాసిపల్లి సుధాకర్రెడ్డి, నలిశెట్టి జగదీశ్వరరావు,కొల్లి రాజ్యలక్ష్మి, కొల్లి శ్రీనివాసులు, సుమంత్రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం..

### ముఖ్య అతిథిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి..

**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**పట్టణంలోని ఆర్యవైశ్యులు ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్యవైశ్య మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. తొలుత ఆదివారం సాయంత్రం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి, ఆలయ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్య సోదరుల కష్టసుఖాలతో పాటు, సాధారణ విషయాలు, వివిధ రంగాల్లో ఆర్యవైశ్యులు సాధించిన ప్రగతి తదితర అంశాల గురించి చర్చించుకోనున్నారు. రాత్రి ఎనిమిది గంటలకు విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రతి ఆర్యవైశ్య సోదరుడు సకుటుంబ సమేతంగా కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా కోరారు.

## టిడిపిలోకి భారీ చేరికలు.



**విడవలూరు మేజర్ న్యూస్.**విడవలూరు మండలం నుంచి వైసీపీ నాయకులు టిడిపిలోకి వలస వస్తున్నారు తాజాగా మండలంలోని గాదెలదీన్నె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో శనివారం చేరారు. గ్రామానికి చెందిన వెల్లంపల్లి దిలీప్ కుమార్, తంగెళ్ల శంభయ్యల నాయకత్వంలో నీలిశెట్టి శ్రీధర్, కొడిమెర్ల శేషయ్య, రాము, సురేంద్రలతో కలిసి వారి మిత్ర బృందం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం చంద్రబాబు నాయుడుకు మాత్రమే సాధ్యమన్నారు. ఈ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర భవిషత్తు ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓట్లేసి చంద్రబాబు నాయుడునీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డినీ, కోవూరు శాసనసభకు పోటీ చేస్తున్న నన్ను భారీ మెజారిటీతో గెలిపించి సహకరించాలని ఆమె గారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మనవ రవిచంద్ర ఆధ్వర్యంలో

### బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటి కార్యక్రమం.



**కావలి మేజన్ న్యూస్ :**కావలి పట్టణంలో స్థానిక 25వ వార్డులో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో వెంకటేశ్వర్ల నాయుడు 25వ వార్డు ఎలక్షన్ కోఆర్డినేటర్ విక్రం రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోని వారికి వివరించారు. ప్రతి గృహానికి వెళ్లి తెలుగుదేశం మేనిఫెస్టోను మహిళలకు సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించడం జరిగింది. తెలుగుదేశం బిజెపి మరియు జనసేన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మరియు కావలి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి గృహానికి తిరిగి కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాట్ అధ్యక్షులు కోటా శ్రీనివాసరెడ్డి ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ, మురళి ,గంగినేని రవీంద్ర, శ్రీనివాస్ రెడ్డి నారాయణ ,విజయం శివరామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహారావు కృష్ణయ్య ,భాష ఆకాష్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం



**నెల్లూరు, (మేజర్ న్యూస్)**ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ ముగిసే వరకు బాధ్యతాయుతంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ సూచించారు. శనివారం సాయంత్రం నెల్లూరు నగరపాలక సంస్థలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నెల్లూరుసిటీ, రూరల్, కోవూరు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని సెక్టోరల్ అధికారులకు పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజు నిర్వహించాల్సిన విధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు సెక్టోరల్ అధికారులు అత్యంత అప్రమత్తంగా తమ విధులను నిర్వహించాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, రూట్ మ్యాప్ లను పూర్తిగా సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ కు ముందు, పోలింగ్ జరిగేటప్పుడు, పోలింగ్ తరువాత ఈ మూడు ప్రక్రియలు చాలా ప్రధానమని, అలాగే ఈవీఎంల మేనేజ్మెంట్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం అందజేసిన హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకుంటే విధుల పట్ల అవగాహన కలుగుతుందన్నారు. పివోలు, ఏపివోల శిక్షణా కార్యక్రమాలను సెక్టోరల్ అధికారులు తప్పక పర్యవేక్షించాలని, శిక్షణలో ఎన్నికల సిబ్బంది అందరూ ఈవీఎంలను నలుగురు చొప్పున తమ చేతులతో స్వయంగా వారే ఆపరేట్ చేసేలా సెక్టోరల్ అధికారులు చూడాలన్నారు. ట్రైనింగ్‌లో అన్ని రకాల ఫామ్స్‌ను ఎలా పూరించాలో పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు.

**పోలింగ్‌కు ముందు 3 గంటలు చాలా కీలకం**

**మాక్‌పోల్ పట్ల అప్రమత్తంగా ఉండాలి**

మే 13 పోలింగ్ రోజున మాక్‌పోల్ ప్రక్రియ పట్ల పివోలు, ఏపివోలు అప్రమత్తంగా ఉండాలని, ఈ ప్రక్రియను సెక్టోరల్ అధికారులు పూర్తిగా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్‌కు ముందురోజే ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్నచోటే సిబ్బంది బస చేయాలని, తెల్లవారుజామున 4.30 గంటలకు నిద్రలేచి 5.30 గంటలకల్లా మాక్‌పోలింగ్ నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు. ఈవీఎంలను ఆన్‌చేసి మాక్‌పోల్ నిర్వహించి స్లిప్ బయటకు తీసి బ్లాక్ కవర్‌లో పెట్టాలన్నారు. తరువాత క్లియర్ చేసి సున్నా చెక్ చేసి ఆఫ్ చేయాలన్నారు. పోలింగ్ నిర్వహించే ముందు ఆన్ చేసి మొత్తం ఓట్లు సున్నా వున్నాయో లేదో చెక్ చేసి సున్నా వుంటే పోలింగ్ ప్రారంభించాలన్నారు. పోలింగ్ ముందు 3 గంటలు చాలా కీలకమని, ఈ ప్రకియను విజయవంతంగా పూర్తిచేస్తే పోలింగ్ విజయవంతమైనట్లేనని చెప్పారు. పోలింగ్ ముగిసిన తరువాత చివరి ఓటు వేసిన తరువాత క్లోజ్ బటన్ నొక్కి పివో డెయిరీలో ట్కెమ్ నోట్ చేయాలన్నారు. సురక్షితంగా రిసెప్షన్ సెంటర్‌కు ఈవీఎంలను చేర్చే వరకు ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా సెక్టోరల్ ఆఫీసర్లు పూర్తి పర్యవేక్షణ బాధ్యత కలిగి వుండాలన్నారు. క్యూలైన్లు, తాగునీరు, పోలింగ్ కేంద్రానికి రాకపోకల మార్గాలు, పోలింగ్ కేంద్రం సమాచారం తెలిపే బ్యానరు మొదల్కెన మౌలిక వసతులు సమకూర్చుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 1200పైగా పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుచేస్తున్నామని, వెబ్‌కాస్టింగ్ కెమెరాలను పరిశీలించి, మొత్తం ప్రక్రియ కవర్ అయ్యేలా అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని, దీనిని పరిశీలించి సెక్టోరల్ అధికారులు సర్టిఫికెటు ఇవ్వాలన్నారు. మూడు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటరు ఫెసిలిటేట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహాయసహకారాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.

**మే 8లోగా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి**

ఓటర్లకు డోర్ టు డోర్ ఓటరు స్లిప్పులను బూత్ లెవల్ అధికారుల ద్వారా అందించే బాధ్యత సెక్టోరల్ ఆఫీసర్లదే అన్నారు. మే 8 నాటికి అన్ని ఓటరు స్లిప్పులను ప్రతి ఇంటికి అందించాలని, మిగిలిన స్లిప్పులను ఆర్వోకు అందించాలన్నారు. మార్క్‌డ్ కాపీ, ఎఎస్‌డి (అబ్సెంటీస్, షిఫ్టెడ్, డెత్) జాబితాను తయారు చేసుకోవాలని సూచించారు.

**అన్నిరకాల సర్టిఫికెట్లను పక్కాగా తయారు చేసుకోవాలి**

అన్ని రకాల సర్టిఫికెట్లను పూర్తిగా చెక్ చేసుకుని రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు. ఏ చిన్న సమస్య ఏర్పడినా ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులకు తెలిపి, తగిన పరిష్కారం చూపాలన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు ప్రిసైడిరగ్ ఆఫీసర్లు, సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అప్పగించే ఈవీఎంలు, స్టేషనరీ నుంచి పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ సెంటర్ల వద్ద అందించే ప్రక్రియ వరకు సెక్టోరల్ ఆఫీసర్లదే పూర్తి బాధ్యత అన్నారు. ఎన్నికల సిబ్బందికి తాజాగా అన్ని భోజన, అల్పాహార సౌకర్యాలను కల్పించాలని సూచించారు. పోలింగ్ అధికారులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మినరల్ వాటర్, బిస్కెట్ ప్యాకెట్లు, పేస్టు, బ్రష్ తో కూడిన కిట్ ను అందజేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సిబ్బందికి విధుల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ముగిసేలా తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరుసిటీ, కోవూరు, సర్వేపల్లి, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, సేతు మాధవన్, చిన్నఓబులేసు, మలోల తదితరులు పాల్గొన్నారు.

# కాకర్ల గెలుపు కోసం త్రిశూల వ్యూహం రచించాం -భోగినేని



**సీతారాంపురం మేజర్ న్యూస్** కాలకేయులు లాంటి వైసీపీ నరరూప రాక్షసుల నుండి ఉదయగిరి నియోజకవర్గ ప్రజలను కాపాడి కాకర్ల సురేష్ ను గెలిపించుకునేందుకు త్రిశ్శుల వ్యూహం రచించామని ఉదయగిరి జనసేన పార్టీ ఇంచార్జ్ బోగినేని కాశీరావు తెలిపారు. శనివారం నాడు సీతారామపురం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తో కలిసి భోగినేని కాశి రావు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత తోడ బుట్టిన బాబాయిని గొడ్డలితో చంపిన వారిని పార్లమెంటు కు పంపాలని చూస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీరు చాలా క్రూరంగా ఉందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మనిషిని చంపితేనే పార్లమెంటుకు అసెంబ్లీకి పోవచ్చు అన్న విధంగా ఉందని తెలిపారు. కరోనా కష్టకాలంలో దళిత డాక్టర్ సుధాకర్ ని గుండు గీయించి చిత్రహింసలు పెట్టి చంపిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్ని ఇంటికి పంపించడం కోసం రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర సమస్యలు గాలికి వదిలేసి తోడబుట్టిన చెల్లెళ్లకు సమాధానం చెప్పలేక తగుదునమ్మా అని బస్సు యాత్ర చేస్తున్న జగన్మోహన్ రెడ్డి తీరు హస్యాస్పదంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో మరల జగన్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం రావణ కాష్టంగా మారుతుందని ఏ ఒక్కరికి భద్రత ఉండదని తెలిపారు.నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ముందుకు పోతున్న ఎన్. డి. ఏ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ను మండల ప్రజలు ఆశీర్వదించాలని తెలిపారు. ఉదయగిరిలో కాకర్ల సురేష్ ని గెలిపించుకొని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ముందు సగర్వంగా నిలబడతానని జన సైనికులకు హామీ ఇచ్చారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన వెంటనే కష్టకాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని సముచిత న్యాయం అందేలా చూస్తానని తెలిపారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**నెల్లూరు(స్టోన్ హౌస్ పేట)**నగరంలోని స్థానిక భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ముందు పార్టీ జెండాని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 సంవత్సరాల కిందట కొంతమందితో ఈ యొక్క భారతీయ జనతా పార్టీ ఏర్పడిందని కానీ ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు ఉన్న స్థాయికి ఎదిగిందని ఆయన వివరించారు అదేవిధంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను తాము గెలిపించుకోవాలని దీనికి ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెల్స్ ఇంచార్జ్ పి సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహనాయుడు ఎన్సీ పెంచలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి లు ఎర్రబోలు రాజేష్ యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శులు పరుశురాం, దాసరి ప్రసాద్,విజయలక్ష్మి ,చిలకా ప్రవీణ్ కుమార్, దాసరి రాజేంద్రప్రసాద్, నెల్లూరు అసెంబ్లీ రూరల్ కన్వీనర్ ఈశ్వరయ్య,గిరి కుమార్ గౌడ్ ముక్కు రాధాకృష్ణ ,కరణం సుభాషిని , కుప్పా ప్రసన్న, ప్రసాదు , హర్ష, సుజన,సోషల్ మీడియా కన్వీనర్ ముని సురేష్, పిడుగు లోకేష్, మండలాధ్యక్షులు మస్తానయ్య ,శ్రీనివాసులు, మల్లీ రవి వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు

## 4వ వార్డులో టిడిపి నాయకుల ముమ్మర ప్రచారం




**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**ఆత్మకూరునియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటీ లోని 4 వ వార్డు లో శనివారం తెలుగుదేశం నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆత్మకూరు మున్సిపాలిటీ లోని జె ఆర్ పేట 128 130 బూత్ లలో బి ఎల్ ఏ లు కాపా వెంకట సుబ్బయ్య మునగల వెంకటరమణ ఇంటింటికి తిరిగి ఆనం రామనారాయణ రెడ్డి గారి ని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆత్మకూరు నియోజకవర్గంలో రామనారాయణ రెడ్డి గతంలో చేసిన అభివృద్ధి గురించి తెలియజేసారు ఈ కార్యక్రమం లో ఆత్మకూరు క్లస్టర్ ఇంచార్జి తోడేటి వేంకటయ్య తెలుగు యువత జిలాయూనిట్ ఇంచార్జ్ దాసరి మధు సుదనా ంవు దాసరి బాలకృష్ణ దేవరాయపల్లి ధనుంజయ షేక్ బాషా పాల్గొన్నారు

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల పరిధిలోని ఇందిరానగర్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఉదయగిరి పట్టణంలోని సూర్య స్కూల్ సమీపంలో నివాసముంటున్న షేక్ ఆలీ (36 )గా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదం గత రాత్రి జరిగినట్లు తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పంచాయతీ కార్యాలయానికి శీతల యంత్రం బహుకరణ



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పంచాయతీ కార్యాలయానికి వివిధ రకాల పనులు పై వచ్చే ప్రజలకు వేసవి తాపము నుండి ఉపశమనం కలిగించేందుకు స్థానిక నివాసి మాజీ సర్పంచ్ కొండ వెంకటేశ్వరరావు సతీమణి కొండ కనకవల్లి జ్ఞాపకార్థం శీతల యంత్రాన్ని బహూకరించారు సుమారు పదివేల రూపాయలు విలువైన ఈ యంత్రాన్ని భార్య జ్ఞాపకార్థం అందజేయడం పలువురి ప్రశంసలను అందుకున్నారు దీనివల్ల కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందే అవకాశం ఉంటుందని పలువురు సంతోషించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ సుజన జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మీడదల రాజారెడ్డి గణపం రమేష్ రెడ్డి పంచాయతీ ఈవో బి శ్రీనివాసులు రెడ్డి తదితరులున్నారు

# సీఎం జగనన్నకు రూరల్ ప్రజలు ఘన స్వాగతం





### - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్వాగతం

### - భారీ జన సంద్రంగా మారిన చింతా రెడ్డిపాలెం క్రాస్

**నెల్లూరు, (మేజర్ న్యూస్)** సాధారణ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న బస్సుయాత్రలో భాగంగా శనివారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతారెడ్డి పాలెం క్రాస్ నుండి బస్సుయాత్ర ప్రారంభమైంది. రూరల్ నియోజకవర్గంలో ప్రవేశించిన సీఎం జగనన్న బస్సుయాత్రకు సంఘీభావం తెలిపేందుకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో వేలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు వైస్సార్సీపీ అభిమానులు చింతారెడ్డిపాలెం క్రాస్ వద్దకు చేరుకుని తమ అభిమాన నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. చింతారెడ్డి పాలెం క్రాస్ ప్రాంతం నినాదాలతో ఆ ప్రాంతమంతా హెూరోత్తింది. అభిమాన నాయకులు సీఎం జగనన్న చూసేందుకు రాజకీయాలకు అతీతంగా వేలాదిగా ప్రజలు సొంత చింతారెడ్డిపాలెం క్రాస్ వద్దకు చేరుకున్నారు. వేలాదిగా విచ్చేసిన వైస్సార్సీపీ అభిమానులు, నాయకులు కార్యకర్తలు, ప్రజలతో ఆప్రాంతమంతా జనసంద్రంగా మారింది. అదే సమయంలో ఆప్రాంతానికి విచ్చేసిన ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చక్కటి చిరునవ్వుతో ప్రజలకు అభివాదం చేస్తూ బస్సు నుండి బయటకు వచ్చి ప్రజలతో కరచలనం చేస్తూ సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల నుండి పలు వినతులను, సమస్యలను సావధానంగా ఆలకించారు. త్వరలోనే ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ , ఆనం విజయకుమార్ రెడ్డి, నగర మేయర్ పోట్లూరు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో పట్టుబిగిస్తున్న "ఆనం"

### -చాపక్రిందనీరులా మద్ధతుకూడగడుతున్న వైనం



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయనున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామాత్యులు, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పట్టు సాధిస్తున్నారు. చాపక్రిందనీరులా పలువురిని ఆకట్టుకుంటూ పార్టీలో చేర్చుకుంటున్నారు. ఇంకా పూర్తిస్థాయిలో ప్రచారానికి దిగకున్నా మండలాల వారీగా, పట్టణంలో ప్రజాసంఘాలవారీగా అనూహ్యంగా మద్ధతు కూడగట్టుకుంటున్నారు. ఆనం ముద్రవేసుకుంటూ ముందుకు దూసుకెళుతున్నారు. ప్రత్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి మేనత్తకుమారుడు సురేంద్రరెడ్డికూడా మద్ధతు ప్రకటించడం విశేషం.అభివృద్ధికావాలా, విధ్వంసం కావాలా, గతంలో చేసిన అభివృద్ధిని గుర్తుచేసుకోండి, మరో ఒక్క అవకాశం ఇవ్వండి మరింతగా శాశ్వత అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ ఆయన ఇచ్చే పిలుపుకు అనేకమంది ఇతర పార్టీల నాయకులు, వివిద ప్రజాసంఘాలవారు, సర్పంచ్‌లు, సాధారణ ప్రజలు ఆకర్షితులవుతున్నారు. ఆనం ఆత్మకూరులో పోటీచేస్తారా లేదా అంటూ కొద్దినెలలుగా రకరకాల పుకార్లు షికారు చేయగా ఎట్టకేలకు 20రోజులు క్రితం అధికారికంగా ఆయన అభ్యర్థిగా ప్రకటించడం తెల్సిందే. ఇప్పటికే వైసిపి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కొన్నినెలలుగా నియోజకవర్గంలో వివిద కార్యక్రమాలద్వారా కలియదిరుగుతున్న విషయం తెల్సిందే. అయితే రామనారాయణరెడ్డి అత్యంత ఆలస్యంగా ప్రవేశించినా స్వల్పసమయంలోనే చాపక్రిందనీరులా ఇతర పార్టీలవారిని, గతంలో తనకు అనుచరులుగా ఉన్నవారిని కలుస్తూ అనేకమందిని రాబట్టుకుంటున్నారు. సాధారణంగా 3తరాల ఆనం కుటుంబీకులు ఇక్కడ ప్రాతినిధ్యం వహించడం, బంధువర్గాలుండడం, రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహించినసమయంలో అనూహ్యంగా నిధులు, సంస్థలు సాధించడం తదితరాలన్నీ ఆయనకు కలిసివస్తున్నాయి. ఇప్పటికే చూస్తుంటే చేజర్ల మండలంలో మాజీ మండలాధ్యక్షుడు అన్నలూరు శ్రీనివాసులునాయుడును పార్టీలో చేరేలా ఒప్పించి పార్టీకండేవావేసి అక్కున చేర్చుకున్నారు. అదే మండలంలో తనకు గతంలో అనుచరులుగా ఉన్న మోదేపల్లి నవకృష్ణచౌదరి, పెంచలనాయుడులు ఆనంను అనుసరిస్తున్నారు. ఇంకా కొందరు ముఖ్యులు కూడా ఆ మండలంలో టిడిపిలో చేరేలా పావులు కదుపుతున్నారు. సంగం మండలంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి టిడిపిలో చేరడంతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలను కూడా పార్టీలో చేర్చుతున్నారు. ఇంకా కొందరు నాయకులు పార్టీలోకి రానున్నారన్న ప్రచారం సాగుతోంది. మర్రిపాడు మండలంలో గతంలో అనుచరులుగా ఉన్న భీమవరం సొసైటి మాజీ అధ్యక్షుడు యర్రమల్ల చిన్నారెడ్డి ఆనంను అనుసరిస్తుండగా పొంగూరుకండ్రిక సర్పంచ్, ఆగ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పలువురు వచ్చి ఆనంను కలిసి తెలుగుదేశం తీర్థం స్వీకరించారు.కంపసముద్రంలో మల్లు శ్రీనివాసులురెడ్డి టిడిపిలో చేరారు. ఇంకా పలువురు మండల,గ్రామస్థాయి నాయకులు చేరనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఏఎస్‌పేట మండలంలో నెల్లూరు మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్, వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి తెలుగుదేశంలో చేరారు. మాజీ రీకో డైరెక్టర్ నంది వివేకానందరెడ్డి ఆనం బాటపట్టారు. రాజవోలు సొసైటి మాజీ అధ్యక్షుడు కాటంరెడ్డి, నారశింహారెడ్డి, ఏఎస్‌పేట మండలంలో పలు గ్రామాల నాయకులు, కుటుంబాలు ఆనం సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. ఆత్మకూరు పట్టణంలో క్లాత్‌మర్చంట్స్, గోల్డ్‌అండ్‌సిల్వర్ మర్చంట్స్, కిరాణా మర్చంట్స్, న్యాయవాదులసంఘం, ప్రవేటు విద్యాసంస్థల యజమానులు, ప్రవేటు టీచర్లు తదితరులందరి మద్ధతను ఆనం సునాయాసంగా పొందగలిగారు. అందరితో ఆత్మీయసమావేశాలు,కలయికలు నిర్వహించి వారి మద్ధతు పొందారు. మండలాలవారీగా, గ్రామాల వారీగా, ఇంకా పలువురు మండల,గ్రామస్థాయి నాయకులు టిడిపిలో చేరేలా ఉన్నారన్న ప్రచారం సాగుతోంది. అనంతసాగరం మండలంలో ఇప్పటివరకు చూస్తే మెటుకూరు కృష్ణారెడ్డి, ఆనం మురళీరెడ్డి,పలువురు సోమశిల నాయకులు ఆనం బాటలోకి రాగా ఇంకా కొందరు కూడా రానున్నారని ప్రచారం సాగుతోంది. ఆత్మకూరు పట్టణంలో వైసిపి కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి ఐదారునెలలనుండే అధికారపార్టీపై తిరుగుబాటుబావుటా ఎగురవేసి అనం బాటను అనుసరిస్తున్నారు. గతంలో ఆయనకు అనుచరులుగా ఉండి వైసిపిలో కొనసాగిన చల్లా రవికుమార్‌రెడ్డి, కొత్తపల్లి రమేష్(మాజీ కౌన్సిలర్), మున్సిపల్ కోఆప్షన్‌మెంబర్ మహబూబ్‌బాషా, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, తోట సుబ్బారావు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి తదితరులు ఆనం వద్దకు చేరుకోగా జిల్లా ఆర్యవైశ్యసంఘ నాయకుల ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆర్యవైశ్యసంఘ నాయకులు ఆనంను కలిసి టిడిపిలో చేరారు. ఒక వార్డు వైసిపి నాయకుడు రహీమ్‌కూడా ఆనంను కలిసి మద్ధతు ప్రకటించారు. ఆత్మకూరు రూరల్ మండలంలో కొందరు ఆనంవద్దకెళ్ళి టిడిపిలో చేరగా ఇంకా పలువురు చేరనున్నారని, ఆత్మకూరులో సీనియర్ నాయకుడు చల్లారవికుమార్‌రెడ్డి కూడా టిడిపి బాటపట్టగా ఇంకా కొందరు కౌన్సిలర్లు కూడా చేరే అవకాశాలున్నాయన్న ప్రచారం సాగుతోంది. మొత్తంమీద ఆనం ఆలస్యంగా ప్రవేశించినా అనూహ్యంగా మద్ధతు కూడగడుతూ పట్టుబిగిస్తున్నారనేది ప్రజాభిప్రాయంగా ఉంది.

# అమరావతి రైతులను పలకరించడమే అదృష్టమైంది

... వేల కోట్ల కోటీశ్వరులతో

పోటీ పడుతున్న ఆశీర్వదించండి

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

-కేఎన్ఆర్ ఆధ్వర్యంలో గౌడ

సంఘీయుల ఆత్మీయ సమావేశం



**నెల్లూరు, కలెక్టరేట్, (మేజర్ న్యూస్)**రాజధాని నుంచి దేవస్థానం వరకు అమరావతి రైతులు పర్యటిస్తున్న సమయంలో నెల్లూరులో వరదల్లో చిక్కుకున్న అమరావతి రైతులను పరామర్శించడమే తన అదృష్టమైందని నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని కిలారి తిరుపతి నాయుడు కళ్యాణ మండపంలో గౌడ సంఘం అధ్యక్షుడు కుడుముల నాగేశ్వరరావు గౌడ్ ( కెఎన్ఆర్) ఆధ్వర్యంలో శనివారం గౌడ సంఘీయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల సమయంలో అమరావతి రైతులు చిక్కుకొనిపోతే వారిని తాను పరామర్శించానని అప్పటి నుంచే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నుంచి తనకు వేధింపులు ప్రారంభమయ్యాయన్నారు. ఆరోజు దైవ సంకల్పమే తన బలమైందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాల వల్లే ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో మసకబారిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో తనపై వేల కోట్ల కోటీశ్వరుడు పోటీ చేస్తున్నారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. గౌడ సంఘం అధ్యక్షుడు కుడుముల నాగేశ్వరరావు గౌడ్ (కెఎన్ఆర్ )మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు అన్నం దయాకర్ గౌడ్, కుడుముల చిరంజీవి, కోసూరు కేశవులు, ఈశ్వరయ్య పలువురు గౌడ సంఘ నేతలు పాల్గొన్నారు.

# జగన్ నీ రాజకీయ నాటకాలు చంద్రబాబు వద్ద సాగవు

# - ఫించన్లు ఇంటికెళ్లి ఇవ్వొద్దని టీడీపీ చెప్పలేదు







- 2019లో తప్పు చేశాం...2024లో ఆ తప్పు చేయం

- ఖచ్చితంగా మా ఓటు సైకిల్ కే

- 8వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

డాక్టర్ పొంగూరు నారాయణతో ప్రజలు

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్ని రాజకీయ నాటకాలు ఆడినా,ఎన్ని ఎత్తుగడలు వేసినా, మా నాయకుడు చంద్రబాబునాయుడు వద్ద సాగవని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తనదైన శైలిలో సున్నితంగా హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన నెల్లూరు నగరం 8వ డివిజన్ లోని రేబాలవారివీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత నారాయణకి స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రచార రథంపై నారాయణ ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకి వేసి ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని ఆయన అభ్యర్థించారు.

**ప్రజల నుంచి అపూర్వ స్పందన...**

నగరంలోని ఏ డివిజన్ కెళ్లినా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని పొంగూరు నారాయణ తెలిపారు. 2014 నుంచి 2019 వరకు నేను చేసిన అభివృద్ధిని ప్రజలే నాకు గుర్తు చేస్తుండడం నిజంగా సంతోషంగా ఉందని చెప్పారు. సాధారణంగా ప్రజలకి వద్దకు మేము వెళ్లి..అమ్మ...మా ప్రభుత్వం ఆ అభివృద్ధి చేసింది...ఈ అభివృద్ధి చేసిందని చెప్పి ఓట్లు అడగాలి...కానీ నేను ఓట్లు అడకముందే...సార్...మీరు చేసిన అభివృద్ధి మాకు గుర్తుందని... 2019లో ఏదో తప్పు చేసేశాం...ఈ సారి అలాంటి తప్పు చేయమని ప్రజలే అంటుండడం ఆనందంగా ఉందన్నారు. నెల్లూరులో ఆల్ మోస్ట్ ఎండ్ టూ ఎండ్ రోడ్లు వేసేశామని,ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పూర్తి చేసి దోమలు లేని నెల్లూరు నగరంగా మార్చి ప్రజలకి దోమల బాధ నుంచి విముక్తి కలిగించాలన్నదే నా లక్ష్యమన్నారు. డివిజన్‌లో పర్యటిస్తుండగా సర్వేపల్లి కాలువ కట్ట మీద జీవిస్తోన్న కొంత మంది చిన్న పిల్లలు వచ్చి సార్ సార్ మాకు ఆడుకునేందుకు పార్క్ కావాలని అడిగారన్నారు. ఖచ్చితంగా మన గవర్నమెంట్ రాగానే మంచి పార్క్ ని ఏర్పాటు చేస్తానని పిల్లలకి నారాయణ హామీ ఇచ్చారు. ఫించన్లు కావాలనే ఇంటికెళ్లి ఇవ్వకుండా...అందరిని సచివాలయాల రమ్మని చెప్పి...ఎండలో నిల్చోబెట్టి వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని వైసీపీ నాయకులకి ఆయన హితవు పలికారు. ఫించన్ల విషయంలో తెలుగుదేశం పార్టీకి చెడ్డ పేరు తేవాలన్న ఉద్దేశంతోనే టీడీపీ నాయకులపై లేని పోని ఆరోపణలు చేశారన్నారు. ఫించన్లు ఇంటికెళ్లి ఇవ్వవద్దని మా పార్టీ నాయకులు అసలు చెప్పలేదని, ఖచ్చితంగా ఇంటికెళ్లే ఫించన్లు ఇవ్వాలనే చెప్పారన్నారు. జగన్మోహన్‌రెడ్డి తన రాజకీయ నాటకంతో తెలుగుదేశం పార్టీకి ఎలాగైనా చెడ్డ పేరు తీసుకురావాలని ఒక ఎత్తుగడ వేశారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 4వేలు పెన్షన్‌ని ప్రతీ నెలా 1వతేదీ ఇంటింటికి పంపిస్తామని చంద్రబాబు నాయుడు చెప్పారని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు , అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ములుముడి గ్రామ అభివృద్ధికి నా వంతు సహకారం

.. ప్రతి ఒక్కరి సంక్షేమం కోసమే సూపర్ సిక్స్ పథకాలు

- కొమ్మరపూడి, ములుముడి లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి బ్రహ్మరథం





**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)**ములుముడి గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఈ గ్రామంలో గ్రామ దేవత ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు గ్రామస్తులు ప్రధానంగా దృష్టి సారించాలని టిడిపి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొమ్మరపూడి, ములుముడి గ్రామంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ములముడి గ్రామ అభివృద్ధికి మిత్రుల సహకారంతో ఇప్పటివరకు 68 లక్షల రూపాయల నిధులు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పరిపాలన కాలంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో 100 రూపాయలు లాక్కుంటుందని విమర్శించారు.ల్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడి చంద్రబాబునాయుడు ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు టీడీపీ ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఇందుపూర్ శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, సర్పంచ్ కరుణాకర్, ఎంపీటీసీ మొహిద్దిన్, అట్ల నరసయ్య, జలదంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జ నరసయ్యను పరామర్శించిన కాకర్ల సురేష్



**ఉదయగిరిమేజర్ న్యూస్.**ఉదయగిరి మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు తమ్ముడు బొజ్జ నరసయ్య అనారోగ్యంతో బాధపడుతూశనివారం ఉదయగిరిలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉండగా ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ వైద్యశాల లోనికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. డాక్టర్ సలహాలు సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ధైర్యంగా ఉండాలని తెలిపారుఈ కార్యక్రమం లో బొజ్జ నరసింహులు గానుగపెంట ఓబులరెడ్డి నల్లిపొగు నరసింహులు గెట్టిబోయిన వెంకటేశ్వర్లు పిచ్చెయ్య కాంతారావు తదితరులు పాల్గొన్నారు